**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## కరీంనగర్ హైవేను జాతీయ రహదారిగా విస్తరిస్తాం

### కేంద్రమంత్రి బండి సంజయ్ కీలక ప్రకటన

**మంచిర్యాల మే 5 :** హైదరాబాద్-కరీంనగర్ -మంచిర్యాల రాజీవ్ రహదారి నాగుపాములా అధ్వాన్నంగా ఉందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. క్వాలిటీ లేకుండా పనులు చేయడంవల్లే ఈ పరిస్థితి ఉత్పన్నమైందని తెలిపారు. రాజీవ్ రహదారిని జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఈ మేరకు నితిన్ గడ్కరీ హామీ కూడా ఇచ్చారని తెలిపారు. అయితే ఆ రోడ్డుకు సంబంధించి కొన్ని సమస్యలున్నాయని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని సదరు కాంట్రాక్టర్‌తో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.


సంపుటి : 1 | సంచిక : 275 | మంగళవారం 06-05-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


# ఉన్న ఆదాయానికి మించి ఉద్యోగులకు పైసా ఇవ్వలేను

### రూ.18,500 కోట్లలోనే జీతాలూ, బాకీలు, సంక్షేమమూ!

### మీ సమరం 98 శాతం ఉన్న ప్రజల మీదా?

### మీ జీతాలు, పెన్షన్లు ఇచ్చే వారి పట్ల బాధ్యత లేదా?

### ఉద్యోగులను ఉద్దేశించి సీఎం రేవంత్ వ్యాఖ్యలు



**హైదరాబాద్, మే 5:** ఉద్యోగ సంఘాలు సమరం చేస్తామని ప్రకటించడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరిపై, ఎందుకు సమరం చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టే బాధ్యత ఉద్యోగులకు లేదా? అని ప్రశ్నించారు. ఆర్థిక పరిస్థితి కుదురుకుంటున్న తరుణంలో కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుందని హెచ్చరించారు. తనను నిలువునా కోసినా వస్తున్న ఆదాయానికి మించి తానేమీ చేయలేనని స్పష్టం చేశారు. ప్రభుత్వం అంటే తాము మాత్రమే కాదని, ఉద్యోగులు కూడా అందులో భాగమేనని చెప్పారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబర్చిన పోలీస్ సిబ్బందికి అవార్డులు అందించే కార్యక్రమం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు మొత్తం కలిస్తే కేవలం 2 శాతం మాత్రమే ఉన్నారని చెప్పారు. రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధి బాధ్యత ఈ రెండు శాతం మంది మీద ఉందన్నారు. ఉద్యోగ సంఘాలు ప్రకటించిన సమరం 98% ఉన్న రాష్ట్ర ప్రజలపైనా అని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పదేళ్లల్లో ప్రభుత్వ ఉద్యోగి ఏనాడే 1న వేతనం తీసుకోలేదని రేవంత్ ప్రస్తావించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.1.58 లక్షల కోట్లు అప్పు తెచ్చిందని, గత ప్రభుత్వం చేసిన అప్పులు, వడ్డీలకు రూ. 1.52 లక్షల కోట్లు కట్టామని వివరించారు. తెచ్చిన అప్పులోంచి ఒక్క రూపాయి కూడా ప్రజా సంక్షేమానికి గానీ, ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలకు గానీ వాడలేదని చెప్పారు. గత ప్రభుత్వం తెచ్చిన అప్పులకు సంబంధించి నెలకు రూ. 7 వేల కోట్లు అసలు, మిత్తి చెల్లిస్తున్నామని వివరించారు. ఉద్యోగుల పదవీ కాలం 58 ఏళ్లనుంచి మూడేళ్లు పెంచిపోయారని, రిటైర్మెంట్ బకాయిలు రూ.8,500 కోట్లు పెడింగ్ పెట్టి వెళ్లారని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పదహారు నెలల్లో రూ.30 వేల కోట్లు రైతుల ఖాతాలకు బదిలీ చేసిందని తెలిపారు. గత ప్రభుత్వం ఉచిత విద్యుత్ బకాయిలు వేల కోట్లు బాకీ పెట్టిందని చెప్పారు.

## మోదీతో రాహుల్ భేటీ

### సైన్యం సన్నద్ధతపై ప్రస్తావన

### సీబీఐ చీఫ్ ఎంపికపై చర్చలు



**న్యూఢిల్లీ, మే 5:** ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. పహల్గాం దుర్ఘటన అనంతరం తలెత్తిన పరిస్థితులు, సైన్యం సన్నద్ధతపై రాహుల్‌తో అభిప్రాయాలు పంచుకున్నట్టు తెలిసింది. ఈ సందర్భంగా రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. నిజానికి ఈ సమావేశం సీబీఐ తదుపరి చీఫ్ ఎంపిక కోసం జరిగింది. సీబీఐ చీఫ్‌ను ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తులతో కూడిన కమిటీ ఎంపిక చేయాల్సి ఉంది. దాంతో రాహుల్‌తో పాటు సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ప్రధాని కార్యాలయానికి వచ్చారు.

## ఉత్తర తెలంగాణలో స్వల్ప భూకంపం

### రిక్టర్ స్కేల్‌పై 3.8 తీవ్రత.. భయంతో రోడ్లపైకి వచ్చిన ప్రజలు



**కరీంనగర్, నిర్మల్, దుబ్బాక, మే 5:** ఉత్తర తెలంగాణలో సోమవారం సాయంత్రం స్వల్పంగా భూమి కంపించింది. నిర్మల్, నిజామాబాద్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు ప్రాంతాలపై ఈ ప్రభావం కనిపించింది. సోమవారం సాయంత్రం 6.50 గంటల సమయంలో వచ్చిన భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.8గా నమోదైంది. భూకంప కేంద్రం ఆసిఫాబాద్ వద్ద ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో భూకంపం వచ్చిన కాసేపటికే ఈదురు గాలులు వీయడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయమేర్పడింది. భయంతో ప్రజలు వీధుల్లోకి పరుగులు తీశారు. గత నెలలోనే 10-17 తేదీల మధ్య ఈ ప్రాంతాల్లో భూకంపం రానున్నట్లు శాస్త్రవేత్తలు ముం దుగానే హెచ్చరించారు. అప్పట్లో భూకంపం రాకపోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. అనూహ్యంగా సోమవారం స్వల్ప భూప్రకంపనలు, ఈదురు గాలులతో ప్రజలు ఆందోళన చెందారు. కరీంనగర్‌లోని కొత్తపల్లి, చొప్పదండి, తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం, గంగాధర, రామడుగు మండలాల్లో.. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురి, మల్లాపూర్, ఎండపల్లి, వెల్గటూర్ మండలాల్లో.. రాజన్న-సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లోని పెద్దపల్లి, రామగుండం, గోదావరిఖని, సుల్తానాబాద్, ధర్మారం, పాలకుర్తి, కమాన్‌పూర్ మండలాలు, ఆసిఫాబాద్‌లోని రెబ్బెన మండలం, మంచిర్యాల జిల్లా జన్నారం మండలా ల్లో భూప్రకంపనలు వచ్చాయి. జగిత్యాలలోని మునిసిపల్ కార్యాలయం లో భూకంపంతో ఫైళ్లు, టేబుళ్లు కదలగా.. మునిసిపల్ కమిషనర్ స్పం దన, ఉద్యోగులు బయటకు వచ్చారు. జగిత్యాల మండలం తిప్పన్నపేటలో ఓ ఇంటి గోడలకు పగుళ్లు రాగా.. భీమారంలోని హనుమాన్‌వాడలో ఓ ఇంటి పైకప్పులు స్వల్పంగా కూలిపోయాయి.

## భూమి కోసం, భుక్తి కోసం పోరాటాలు చేసిన ఆదివాసీల జిల్లా ఇది..



**కొమురం భీం, మే 5 :** తెలంగాణలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ పర్యటిస్తున్నారు కొమురం భీం జిల్లా లోని కాగజ్‌నగర్ లో రూ. 3,694 కోట్లతో ఐదు జాతీయ రహదారులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు, బండి సంజయ్ , కిషన్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క , ఎంపీలు , ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు.

**చీకటి ఉండే చోట వెలుగులు నింపాలి...**

చీకటి ఉండే చోట వెలుగులు నింపాలని, తనకు 13 డాక్టరేట్లు ఉన్నాయని.. తాను ఇంజనీరును కానని, అయినా 13 డాక్టరేట్లు ఉన్నాయని నితిన్ గడ్కరీ చెప్పారు. ఇక్కడి ప్రజల సమ్యలు అర్థం చేసుకునే రోజు వచ్చిందని అన్నారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తోందని, రోడ్లు బాగున్న దేశాన్నే అభివృద్ధి చెందిన దేశంగా భావిస్తారని అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ-మహారాష్ట్ర మధ్య రోడ్డు కనెక్టవిటీ మరింత పెరగనుందని, భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం చేస్తామని చెప్పారు. సూర్యాపేట నుంచి దేవరపల్లి వరకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మిస్తామన్నారు. నాగపూర్ నుంచి విజయవాడ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. జగిత్యాల- కరీంనగర్ హైవే విస్తరణ వేగవంతం చేస్తామని, వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులే దేశాభివృద్ధి అని అన్నారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్య తగ్గించేందుకు చర్యలు తీసుకుంటామని నితిన్ గడ్కరీ స్పష్టం చేశారు.


## అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థలపై లేదు..

### హరీశ్‌రావు



**సిద్దిపేట మే 5 :**
సీఎం రేవంత్ రెడ్డికి అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థల మీద లేదని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సరైన కరెంటు ఇవ్వక నీళ్లు ఇవ్వక పంటలు ఎండ కొట్టిందని.. రైతులను అన్ని రకాలుగా తిప్పలు పెడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు.. నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు.. నీళ్లు ఇవ్వలేదు.. పండిన పంటను కూడా కొనడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం రుణమాఫీ కాని వారి వివరాలతో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. మరికొన్ని చోట్ల దొంగల బెడద కూడా రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థ మీద రేవంత్ రెడ్డికి లేదని మండిపడ్డారు. జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా మామిడి రైతులు నష్టపోయారని తెలిపారు. పత్తి రైతులకు ప్రభుత్వం మోసం చేసింని అన్నారు. %జజ×% అధికారులతో కలిసి పత్తి రైతులను ముంచి 3500 కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించిన తర్వాత విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కాంటాలు పెట్టి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని వేడుకుంటున్నా కనికరం లేదని అన్నారు. సాగు నీళ్లు రాక వరి పొలాలు ఎండిపోయి ఉన్న కాస్త నీళ్లతో పంటను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డా.. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద కూడా కన్నీటి బాధలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోనస్ ఇస్తామని ప్రకటించారు తప్ప ఆచరణ లేదని అన్నారు. బోనస్ పెద్ద బోగస్ అయ్యిందని విమర్శించారు. ఈ సీజన్ ఇప్పటి వరకు 25లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 10.32 లక్షల టన్నుల సన్నాలు, 14.11 లక్షల టన్నుల దొడ్డు వడ్లు ఉన్నాయని తెలిపారు.

## భారత్‌కు సహకారం అందిస్తాం : రష్యా అధ్యక్షుడు



**న్యూఢిల్లీ, మే 5 :**
ఉగ్రమూకలను పెంచిపోషిస్తూ పాక్ చేస్తున్న నీచపు పనులను మన ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్ కు సవివరంగా వివరించారు. ఇటీవల జరిగిన పహల్గాం దురాగతానికి సంబంధించి కీలకమైన విషయాల్ని పుతిన్ కు మోదీ తెలియజేసినట్టు సమాచారం. ఉగ్రవాదులకు పాక్ ప్రభుత్వం, పాక్ సైన్యం అందిస్తున్న సహకారం గురించి, దానివల్ల ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న అనర్థాల గురించి కూడా పుతిన్ కు ప్రధాని మోదీ వివరించారు. ప్రధాని మోదీతో ఇవాళ రష్యా అధ్యక్షుడు పుతిన్ ఫోన్లో సంభాషించారు. ఈ సందర్భంలో ప్రధాని మాటలతో పూర్తిగా ఏకీభవించిన పుతిన్, ఉగ్రవాద నిర్మూలనలో భారత్ కు అన్నివిధాల సహాయకారిగా ఉంటామని, చారిత్రకమైన ఇరుదేశాల సంబంధ బాంధ్యవ్యాలు ఎప్పుడూ కొనసాగుతాయని కూడా పుతిన్ భారత్ కు హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22న 26 మందిని బలిగొన్న ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన పుతిన్, బాధిత కుటుంబాలకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు. దాడికి కారణమైన వారిని, వారి మద్దతుదారులను కూడా చట్టం ముందు నిలబెట్టాలని పుతిన్ నొక్కిచెప్పారని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. 'అధ్యక్షుడు పుతిన్ భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఫోన్ చేసి భారతదేశంలోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించారు. అమాయకుల ప్రాణనష్టం పట్ల ఆయన తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పోరాటంలో భారతదేశానికి పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ దారుణ దాడికి పాల్పడిన వారిని, వారి మద్దతుదారులను చట్టం ముందు నిలబెట్టాలని ఆయన నొక్కి చెప్పారు" అని MEA ప్రతినిధి రణధీర్ జైస్వాల్ (గతంలో ట్విట్టర్)లో ఒక పోస్ట్‌లో తెలిపారు.

## హైదరాబాద్‌లో ఐడీటీఆర్ ఏర్పాటు చేయండి

### ఐటీఎంఎస్ ఏర్పాటుకు రూ.55 కోట్లు ఇవ్వండి

### ఎస్ఏఎస్‌సీఐకి రూ.176.5 కోట్లు విడుదల చేయండి

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి మంత్రి పొన్నం లేఖ



**హైదరాబాద్, మే 5:** తెలంగాణలో రవాణా రంగ అభివృద్ధికి కేంద్ర సర్కారు సహకారం అందించాలని కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లేఖ రాశారు. ముఖ్యంగా ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(ఐఐటీఎంఎస్), డ్రైవింగ్ ట్రైనింగ్ సంస్థల ఏర్పాటు, డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌ల ఆటోమేషన్, ఎలక్ట్రిక్ వాహన ప్రోత్సాహం వంటి రంగాల్లో ఆర్థిక సహాయం అందించాలని కోరారు. హైదరాబాద్ పరిసరాల్లో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్(ఐడీటీఆర్) కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం సిరిసిల్లలో ఉన్న ఐడీటీఆర్ నగరానికి దూరంగా ఉండటం ఇబ్బందిగా మారిందని అన్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 40 ఎకరాల భూమి ఉందని, అక్కడ కొత్త ఐడీటీఆర్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరారు. ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి తక్షణమే ఈ-చలాన్లు జారీ చేసే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఇంటిగ్రేటెడ్ ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను(ఐఐటీఎంఎస్) తెలంగాణ ప్రభుత్వం అమలు చేయాలని నిర్ణయించిందని, దీని కోసం కేంద్రం రూ.55 కోట్లు సాయం అందించాలన్నారు. వాహన స్క్రాపింగ్ విధానం మరియు ఆటోమేటెడ్ టెస్టింగ్ స్టేషన్ల అమలులో భాగంగా కేంద్రం మంజూరు చేసిన రూ.176.5 కోట్లు ఇంకా విడుదల చేయలేదని, వాటిని 2025-26 ఆర్థిక సంవత్సరంలో తప్పనిసరిగా విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న 57 డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్‌లను ఆటోమేట్ చేయడానికి రూ.43.45 కోట్ల ఖర్చు అవుతుందని, డ్రైవింగ్ లైసెన్స్ జారీ ప్రక్రియను పారదర్శకంగా మార్చే ఈ ప్రయత్నానికి కేంద్రం నిధులు ఇవ్వాలని గడ్కరీని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రేషన్ కార్డు

# తప్పనిసరి అనే నిబంధనను తొలగించాలి

**తొవ్వ,కేసముద్రం, మే 05:**



ఇందిరమ్మ ఇళ్ల పథకంలో రేషన్ కార్డు తప్పనిసరి అనే నిబంధనను తొలగించాలని బిజేపీ పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల రమేష్ అన్నారు.రేషన్ కార్డు లేకపోయినా నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అనిగతంలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖా మాత్యులు తెలిపారు.మంత్రి చెప్పారంటే ప్రభుత్వం చెప్పినట్లే అని అన్నారు. కాని అధికారులకు ఎలాంటి అధికారికంగా ఉత్తర్వులు లేదా జివో లు అందక పోవడంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో పక్కా ఇండ్లు లేని నిరుపేదలు రేషన్ కార్డు లేని కారణముగా కేసముద్రం మండలంలో అనేక మంది నిజమైన లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద అనర్హులుగా మిగిలి పోతున్నారని..పక్కా గృహాలు లేని నిరుపేదలకు రేషన్ కార్డు తప్పనిసరి ఉండాలనే నిబందన వలన అనేక ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారని అందుకు వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందిచి ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియలో విధించిన అనేక కఠీన నిబంధనలను తోలగిస్తూ ప్రత్యేక ఉత్తర్వులు జారి చేయాలనీ డిమాండ్ చేస్తూ సోమవారం నాడు కేసముద్రం మండల బిజెపి అద్యక్షుడు ఉప్పునూతల రమేష్ అద్వర్యంలో కేసముద్రం తహసిల్దార్,ఎంపిడివో ల కు ఇచ్చి ప్రభుత్వానికి విజ్ఞాపన పత్రం అందచేసారు.ఈ సందర్భముగా కేసముద్రం మండల బిజెపి అద్యక్షుడు ఉప్పునూతల రమేష్ మాట్లాడుతూ గతంలో పాలించిన రాష్ట్ర ప్రభుత్వం నిరు పేదలకు రేషన్ కార్డ్ లు ఇవ్వడం విస్మరించి అధికారం కోల్పోతే ఇప్పుడున్న ప్రభుత్వం గ్యారంటిల పేరుతో నీరు పేదలకు రేషన్ కార్డ్ లు మంజూరు చేస్తామని హామీ యిచ్చి,ఇప్పటివరకు నిరు పేదలకు రేషన్ కార్డ్ లు జారి చేయకపోవడంతో రాష్ట్ర పభుత్వం ఇచ్చిన హమిలలో ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో విదించిన నిబందనల ప్రకారం నిజమైన గుడు లేని నిరుపేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ప్రస్తుతం ఇస్తున్న ఇందిరమ్మ ఇళ్ల లో చాలా మంది నీరు పేదలు రేషన్ కార్డ్ లు లేక అర్హత కోల్పోతున్నారు.కావున వారందరికీ అర్హత కల్పించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని.గత 15 ఏళ్ల కింద ఇచ్చిన కొంతమంది నిరుపేదల ఇందిరమ్మ ఇండ్లు శిధీలవస్థ లో ఉన్నాయి అప్పుడు ఇచ్చిన డబ్బులు సరిపోక రేకులు ఇల్లు కట్టుకున్నారు.ఇంకా కొంత మంది దళారులు కూడ లబ్ధిదారులకు తెలియకుండా బిల్లులు ఎత్తుకున్నారు.కావున ప్రస్తుత దశలో ఆ పేదలకు కూడా అవకాశం కల్పించాలని బ్రతకడానికి నాలుగు చక్రాల వాహనాలు కొన్నవారిని కూడా అనర్హులుగా పరిగణించారు .ఉదాహరణకు వడ్డెరలు బావుల్లో బండలు పగలగొట్టే కంప్రెషన్ ట్రాక్టర్ లు, నిరుద్యోగులు ఉపాధి కోసం వ్యవసాయ నికి ఉపయోగ పడే ట్రాక్టర్ లు కొనుక్కొని డ్రైవింగ్ చేసుకుని బతికేవారు,స్వయం ఉపాధికోసం కార్,జీప్ లు కొనుకున్నవారు కూడా అనర్హులు అవుతున్నారని. కావున వీరిలో పక్కా గృహాలు లేని నిరుపేదలను కూడా అర్హులుగా పరిగణించాలని ప్రాభవాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజేపి జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్ మట్లాడుతూ తండాల్లో ఐదు ఎకరాల కు పైగా ఉన్న లబ్ది దారులలో ఆర్ ఓ ఎఫ్ ఆర్ (అటవీ )భూములను పట్టభూములుగా పరిగణించకుండ ఇందిరమ్మ లబ్ది దారులజాబితా తొలగించకూడదు. .ఎందుకంటే అవి మెట్ట భూములు,వాటిపై వారికి పూర్తి హక్కులు లేవు.కావున వారిని అర్హులుగా తీసుకోవాలి..పొరపాటున ఎల్ త్రీ జాబితాలో ఉన్న వారిని తప్పనిసరిగా అర్హులుగా ప్రకటించాలి.గ్రామ పంచాయితీ,మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికుల కు తప్పనిసరిగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలి ఇళ్ళు కట్టుబడికి ఇసుక అధిక వ్యయం అవుతున్నందున ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు ఉచితంగా అందిచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు.కావున ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో రేషన్ కార్డ్ తప్పని సరిగా ఉండాలనే నిబందన తోపాటు ఇంకా పైన పేర్కొన్న నిబందనలను ఎత్తివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సర్కులర్ లేదా అనుబంధ జీవో విడుదల చేయాలని నిజమైన గుడు లేని నిరుపేదలకు న్యాయం చేయాలని బిజెపి కేసముద్రం మండల శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి విజప్తి చస్తున్నాడని అన్నారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పునుతుల రమేష్, బిజెపి జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల ప్రధాన కార్యదర్శులు బోగోజు నాగేశ్వరచారి,బోనగిరి ఉపేందర్, మండల ఓబీసీ అధ్యక్షులు మల్యాల రాములు,మండల కోశాధికారి లెంకలపల్లి శ్రీనివాస్, కేసముద్రం బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు మంగిశెట్టి నాగయ్య,బచ్చు లక్ష్మి నారాయణ,బానోత్ సంపత్,జాటోత్ సురేష్, పోలేపల్లి సంపత్ రెడ్డి బొల్లోజు విరచారి,చెల్లగోల వెంకటేష్,సింగంశెట్టి మధుకర్ తదితరులు పాల్గొన్నారు..

## ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్గా కల్వల

# మోడల్ స్కూల్ ఆంగ్ల అధ్యాపకుడు

**తొవ్వ,కేసముద్రం, మే 05:**



కల్వల మోడల్ స్కూల్ ఆంగ్ల ఉపాధ్యాయులు ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సంస్థ తమ సర్టిఫైడ్ ట్రైన ర్ గామోడల్ స్కూల్ లో ఆంగ్ల అధ్యాపకుడు గా పనిచేస్తున్న మద్దినేని వీరబాబు ను గుర్తిస్తూసర్టిఫికెట్ జారీ చేసింది. విద్యార్థుల్లో కెరీర్ గైడెన్స్ యువతలో పర్సనాలిటీ మేనేజ్మెంట్ మరియు లైఫ్ స్కిల్స్, వయోజనుల్లో వృత్తిపరమైన వ్యక్తిగతమైన సమస్యలను ఆటంకాలను అధిగమించ ేడానికి వీరి సేవలను వినియోగించుకునేటట్లు అర్హత కల్పించింది.నెల రోజులపాటు పైన చెప్పిన అంశాలలో శిక్షణ ఇచ్చి 98 శాతం స్కిల్ అచీవర్గా గుర్తించామని పేర్కొంటూ నిన్న ఖమ్మంలో జరిగిన రీజియన్ త్రీ ట్రైనర్స్ క్యాంపులో అవార్డు ప్రధానం చేయడం జరిగింది.ప్రిన్సిపాల్ పరిమి నవీన్ ఉపాధ్యాయ బృందం అభినందించారు..

# జనసేన కార్యకర్తలకు సభ్యత్వ కిట్ల పంపిణీ

**ప్రత్యేక గుర్తింపుతో యువతకు అవకాశాలు**

**జనసేన మండల అధ్యక్షుడు బుజ్జిబాబు**



**అల్లూరి జిల్లా,చింతపల్లి తొవ్వ న్యూస్ మే 05 :** జనసేన పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు వంతల బుజ్జి బాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలకు సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రయాణ సమయంలో ఎటువంటి ప్రమాదవశాత్తూ ఆసుపత్రిలో చేరితే, వారి వైద్య ఖర్చులకు జనసేన అండగా నిలుస్తుంది. ఇందుకోసం ఇన్సూరెన్స్ పాలసీని కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు, సైనికులకు సముచిత స్థానం కల్పిస్తామని స్పష్టం చేశారు. మండలంలోని మారుమూల గిరిజన గ్రామాల్లో జనసేన పార్టీ మరింతగా విస్తరింపజేసి త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, కో ఆర్డినేటర్ రాజుబాబు, యూత్ అధ్యక్షులు గాజుల శ్రీను, రమణ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న జరిగే దేశవ్యాప్త

# సమ్మెను జయప్రదం చేయండి

**కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలి**

**జల్లె జయరాజ్ సిఐటియు మండల కార్యదర్శి**

**తొవ్వ,కేసముద్రం, మే 05:**



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) అనుబంధ కార్మికులు సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజ్, మున్సిపల్ కార్మికుల అధ్యక్షులు జాటోత్ మండలాల్ ఆధ్వర్యంలో కేసముద్రం మున్సిపల్ కార్యాలయంలోని అధికారి ప్రభాకర్కు సమ్మె నోటీస్ ఇవ్వడమైనది.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జయరాజ్ మాట్లాడుతూ శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.నాలుగు లేబర్ కోడులు అమలు జరిగితే కార్మిక సంఘాల హక్కులు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారని కార్మిక శాఖ కా గూడా నిర్వీర్యం చేయబడుతుందని అన్నారు..కార్మిక హక్కుల రక్షణకై ఈనెల 20వ తారీకున జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఇకనైనా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిర్రు కనక లక్ష్మీ, ఎండి అక్బర్,సుంచు కొమురయ్య శ్రావణ్,సునీత, వీరన్న,స్వామి,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు..

# పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**-బహుజన సమాజ్ పార్టీ ఆద్వర్యంలో డిమాండ్**

**తొవ్వ,గార్ల మే 05**

ఇందిరమ్మ ఇళ్లు పార్టీ లకు అతీతంగా అర్హులైన పెద వారికి మాత్రమే అందించాలని ప్రభుత్వానికి బహుజన్ సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించినటువంటి ఆరు పథకాల్లో ఒకటి ఇందిరమ్మ ఇల్లు పథకం ఒకటి నియోజకవర్గాల వారీగా కేటాయించినటువంటి మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి మాత్రమే కేటాయించాలని,ఇందిరమ్మ ఇల్లు విషయంలో ఈ ప్రభుత్వం గనుక వారి సొంత నిర్ణయాలు మేరకు కాంగ్రెస్ పార్టీ స్వప్రయోజనాల కొరకు ఇల్లు కేటాయించా గలిగితే గత ప్రభుత్వానికి ప్రజలు ఏ విధంగా తగిన గుణపాఠం చెప్పారో ,మీకు కూడా రాబోయే స్థానిక ఎన్నికలలో తగిన విధంగా ఓటు రూపంలో తప్పకుండా ప్రజలు గుణపాఠం చెబుతారని, స్వయంగా స్థానిక ఎమ్మెల్యే వారితో పాటు ప్రభుత్వాధికారులు స్పందించి ఎవరైతే అర్హులై ఈ రోజు నీడ లేకుండా అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతున్నారో, ఆ కుటుంబాన్ని పరిశీలనలోకి తీసుకొని వారికే ఆచ తూచా క్రమం తప్పకుండా ఇల్లు కేటాయించాల్సిందిగా ఈ సందర్భంగా మేము తెలియజేస్తున్నామని,వారి స్వప్రయోజనాల కొరకు అనుగుణంగా ఇందిరమ్మ ఇల్లు మలుచుకుంటే తప్పకుండా మేము ప్రశ్నించవలసి వస్తుంది, దానికి మీరు సరైన సమాధానం కనిక ఇవ్వకపోతే తప్పకుండా గత ప్రభుత్వానికి వచ్చిన పరిస్థితి మీకు కూడా తప్పకుండా వచ్చే విధంగా నిరంతరం మేము పోరాటాలు చేస్తామని వెంకన్న తెలిపారు.

# ఎమ్మెల్యేకు జాతర ఆహ్వాన పత్రిక అందజేత

**యాదాద్రి జిల్లా: వలిగొండ: తోవ్వ ప్రతినిధి: మే 05**



వలిగొండ మండలం అరూరు గ్రామం లో శ్రీ చెన్నకేశవ స్వామి జాతరకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ, సోమవారం అరూరు గ్రామ పెద్దలు ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, వేదాంతం రాజ సింహం చార్యులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మచ్చగిరి గుట్ట డైరెక్టర్ బండిరవికుమార్, అరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్, మాజీ ఎంపిటిసి పోయిలపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, మత్స్య కార్మిక సంఘంకార్యదర్శి పిట్టల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

## ఎంఈఓ గవ్వ జ్యోతి



యాదాద్రి జిల్లా :రామన్నపేట: తోవ్వ ప్రతినిధి: మే 05 విద్యారులు తాము ఎంచుకున్న విషయాలను ఇష్టంగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, జన్మని చ్చిన తల్లిద ండ్రులకు, కన్న ఊరుకు మంచి పేరు తేవాలని రామన్నపేట మండల విద్యాశాఖాధికారిణి గవ్వ జ్యోతి కోరారు. రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థినులు ప్రభుత్వ జూనియర్ కళాశాల రామన్నపేట లోనూ చదువుతూ.. కాలేరు శ్రేష్ట సీసీ మొదటి సంవత్సరం లో, కాలేరు నందిని ఎం ఎల్ టి మొదటి సంవత్సరం లో, కాలేరు వర్షిత ఈటి మొదటి సంవత్సరం లో జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించి జిల్లా కలెక్టర్ హనుమంతరావు గారిచే ఘనంగా సమానించబడడం రామన్నపేట మండలానికి గర్వకారణమని కొనియాడారు. వీరిని ఆదర్శంగా తీసుకొని మండలంలోని ఇతర విద్యార్థులు తమ తమ సబ్జెక్టులలో రాణించాలని ఆకాంక్షించారు. సోమవారం ముగ్గురు విద్యార్థినులు శ్రేష్ట, నందిని, వర్షితలను, వారి తల్లిదండ్రులను ఎంఈఓ గవ్వ జ్యోతి అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, మెసెంజర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ పాదయాత్రలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు

**తొవ్వ,కేసముద్రం, మే 05:**




రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన ,అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు కేసముద్రం మండలం అన్నారం తాళ్లపూసపల్లి గ్రామాలలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి పృద్వి,నేరేటి కొమరయ్య గౌడ్ ఆధ్వర్యంలో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్,అభియాన్ సన్నాక సమావేశం,పాదయాత్రలో ముఖ్యఅతిథిలుగా కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,పిసిసి సభ్యులు దశ్రు నాయక్,డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి,పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాగేశ్వర్ రావు మాట్లాడుతూ..కుల, ంత,ప్రాంత ,లింగ,ధనిక ేపేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు కల్పించిన ఈ గొప్ప రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన అందరి బాధ్యత అన్నారు..బీజేపీ పార్టీ మహాత్మ గాంధీ వారసత్వాన్ని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం చాలా బాధాకరం అన్నారు..బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ,ప్రజాసౌమ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందాన్నారు.సంవిధాన్ కో బచావో.. బీజేపీ కో హటావో అంటూ నినాదాలిచ్చారు..ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కదిరే సురేందర్,ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ రావుల మురళి,వేముల శ్రీనివాస్ రెడ్డి,పోలేపాక నాగరాజు ,మార్కెట్ డైరెక్టర్ చింతకుంట్ల యాదగిరి,మాజీ ఉప్పసర్పంచ్ బానోత్ చిన్న వెంకన్న,కనుకుల రాంబాబు నాన్య నాయక్,మాజీ సర్పంచ్ దాసు గౌడ్,భూపతి వాసు,పిట్టల యేసు,సునీల్,గౌస్, అజయ్,బండారు సత్తయ్య, అల్లి అశోక్,వెంకన్న,కాలేరు వెంకన్న,రాజేందర్ గౌడ్,శ్రవణ్ గౌడ్,అనిల్ విజయ్,శీలం యాకన్న,దశరథం,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**సిర్పంగి స్వామి సిపిఎం మండల కార్యదర్శి**

**యాదాద్రి జిల్లా :వలిగొండబీ తొవ్వ ప్రతినిధి: మే 05**



దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోదీ బిజెపి పాలనపై 'మేడే' అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదామని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో మే డే పురస్కరించుకొని సిపిఎం జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ భారత స్వాతంత్ర పోరాటానికి ముందు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిందని అదేవిధంగా భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలకు అనేక హక్కులు అవకాశాలు ఉన్నాయని వాటిని తొలగించేందుకు భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని కుట్రలను చేస్తుందన్నారు విపరీతంగా ధరలను పెంచుతూ కార్పొరేట్లకు లాభం వచ్చే విధంగా పేదలపై తీవ్రమైన భారాలు పడే విధంగా పరిపాలన కొనసాగిస్తుం దన్నారు. మరోవైపు ప్రజల్లో కులమత వైశాల్యాలను సృష్టిస్తూ ప్రజలను విభజించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రజలు ఐక్యంగా ఉండి బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తిరగబడేందుకు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జండా ఆవిష్కరణ సిపిఎం సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి నిర్వహించగా సిపిఎం మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య, నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, పన్నాల పాండు రెడ్డి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, చేగురి నరసింహ,కేసాని మల్లేశం,సిఐటియు నాయకులు ఎల్లంకి బాలయ్య, సింగిరెడ్డి బాల్ రెడ్డి,పొట్ట మల్లయ్య, సు ర్కంటి యాదిరెడ్డి, కీసరి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక అభివృద్ధికి తొలి అడుగు

**గ్రామస్తుల దీర్ఘకాల కలను నెరవేర్చిన సర్పంచ్ గోపాల్**

**అల్లూరి జిల్లా,చింతపల్లి తొవ్వ న్యూస్ మే 5 :**



లోతుగడ్డ జంక్షన్ సమీపంలోని స్మశాన వాటికకు త్రాగునీటి సౌకర్యం కల్పించే ఒదుకు చేపట్టిన బోరు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల దీర్ఘకాల అభిలాషను నెరవేర్చే దిశగా పెదబరడ గ్రామ సర్పంచ్ సమిడి గోపాల్ జిల్లా పరిషత్ నిధులను వినియోగిస్తూ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “స్మశాన వాటికల అభివృద్ధిలో భాగంగా నీటి సదుపాయం కీలకమైంది. ఇది పర్యావరణ పరిరక్షణ, చెట్ల సాగు, శుభ్రత నిర్వహణకు దోహదపడుతుంది,” అని పేర్కొన్నారు. సర్పంచ్ గోపాల్ మాట్లాడుతూ, బోరు పూర్తయిన అనంతరం త్రాగునీటి అవసరాలతో పాటు చెట్ల సాగు, శుభ్రత చర్యలకూ ఇది ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా మరిన్ని మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ నాగూర్, నమ్మి శ్రీను, పిండి రమణ, గొలుసు సురేష్, నక్క రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. సర్పంచ్ గోపాల్కు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. “ఈ బోరు శాశ్వత నీటి సమస్యకు పరిష్కారంగా నిలుస్తుంది,” అని ఆశాభావం వ్యక్తం చేశారు.

### మరోసారి నాగ చైతన్య, శోభిత ప్రెగ్నెన్సీ రూమర్స్..

# చీరకట్టే కారణమా?



సమంతతో విడాకుల తర్వాత నాగ చైతన్య టాలీవుడ్ హీరోయిన్ శోభితని వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. పెళ్లి తర్వాత చైతూకి తండేల్ రూపంలో పెద్ద హిట్ దక్కింది. ఇంత పెద్ద బ్లాక్ బస్టర్ రావడంతో మంచి సక్సెస్ జోష్‌లో ఉన్నారు చైతూ. పెళ్లయిన తర్వాత శోభిత వచ్చిన వేళా విశేషమంటూ అక్కినేని అభిమానులు సంబరాలు చేసుకున్నారు. అయితే కొద్ది రోజులుగా శోభిత ధూళిపాళ్ల ప్రెగ్నెంట్ అనే వార్తలు వైరల్ అవుతున్నాయి.

త్వరలోనే అక్కినేని కుటుంబంలో ఓ చిన్నారి అడుగు పెట్టబోతున్నాడని తెలిసి అభిమానులు ఈ జంటకు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు. అయితే అవన్నీ ఫేక్ అని అక్కినేని కాంపౌండ్ క్లారిటీ ఇచ్చింది. తాజాగా మరోసారి శోభిత ప్రెగ్నెంట్ అంటూ ప్రచారం మొదలు పెట్టారు. అందుకు కారణం శోభిత చీరకట్టు అని అంటున్నారు. ఇటీవల ముంబైలో జరిగిన వేవ్స్ 2025 ఈవెంట్‌లో శోభిత ధూళిపాల వదులుగా ఉండే చీర కట్టులో కనిపించడం తో మళ్లీ ప్రచారం మొదలు పెట్టారు. ఇటీవల ఆమె ధరిస్తున్న వస్త్ర శైలిని గమనించిన కొంతమంది, ఆమె గర్భవతిగా ఉండొచ్చని ఊహించుకుంటున్నారు. ఈ విషయంపై ఓ మీడియా సంస్థతో చైతు, శోభిత సన్నిహితులు ఇలా స్పందించారట. ఆమె వేసుకుంది మేటర్నిటీ డ్రెస్సు కాదు, యాంటీ-ఫిట్ డ్రెస్సు . కేవలం వస్త్ర ధారణ వల్ల ఇలాంటి రూమర్స్ రావడం ఆశ్చర్యంగా ఉంది అని అన్నారట. దీంతో పుకార్లకి పులిస్టాప్ పడింది. సమంత నుండి విడిపోయిన తర్వాత శోభిత ప్రేమలో పడ్డ నాగ చైతన్య కొన్నాళ్లు వారి రిలేషన్‌ని సీక్రెట్‌గా ఉంచాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో మొదలైన ఒక సాధారణ ఇంటరాక్షన్‌తో ఈ ఇద్దరు చాలా క్లోజ్ అయ్యారు. వీరిద్దరికీ తెలుగు భాషపై ఉన్న ప్రేమ, ఉమ్మడి అభిరుచులు మరింత దగ్గర చేశాయి అని ఇటీవల ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు. 2024 ఆగస్టు 8న హైదరాబాద్ లో సన్నిహితుల మధ్య నిశ్చితార్థం చేసుకున్న ఈ జంట, 2024 డిసెంబర్ 4న అన్నపూర్ణ స్టూడియోస్, హైదరాబాద్‌లో తెలుగు సంప్రదాయ పద్ధతి లో వివాహం చేసుకున్నారు. ఇటీవల శోభిత వేషదారణ అభిమానుల్లో కొత్త అనుమానాలు పుట్టిస్తున్నాయి. అయితే అది కేవలం ఫ్యాషన్ స్టైల్ మాత్రమేనని స్పష్టమవుతోంది.

### ఈ వారం ఓటీటీలో

# సందడే సందడి..



ప్రతి వారం థియేటర్స్‌లో, ఓటీటీలో పలు సినిమాలు, వెబ్ సిరీస్‌లు స్ట్రీమింగ్ అవుతుండడం మనం చూస్తూనే ఉన్నాం. థియేటర్స్‌లో మంచి సినిమాలు విడుదల అవుతున్నా కూడా ఓటీటీలో వచ్చే కంటెంట్‌పై ప్రేక్షకులు ఆసక్తి చూపిస్తూనే ఉన్నారు. ఈ వారం థియేటర్ లో పలు సినిమాలు ప్రేక్షకులని అలరించేందుకు రెడీగా ఉన్నాయి. వాటిలో ప్రధానంగా శ్రీ విష్ణు సింగిల్, సమంత నిర్మాతగా వ్యవహరిస్తోన్న శుభం చిత్రాలు ఉన్నాయి.

ఈ సినిమాల ట్రైలర్, టీజర్స్ మూవీపై భారీ అంచనాలు పెంచాయి. ఇక వీటితో పాటు శ్రద్ధా శ్రీనాథ్ కలియుగమ్-2064, నవీన్ చంద్ర బ్లైండ్ స్పాట్ వంటి సినిమాలు సిల్వర్ స్క్రీన్ పై సందడి చేయనున్నాయి. మరోవైపు మెగాస్టార్ చిరంజీవి ఆల్ టైమ్ బ్లాక్ బస్టర్ మూవీ జగదేక వీరుడు అతిలోక సుందరి కూడా థియేటర్స్‌లో రీరిలీజ్ కానుంది. ఈ క్లాసికల్ మూవీని థియేటర్స్‌లో చూడాలని ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఓటీటీల విషయానికి వస్తే. .ఈ వారం ఎంటర్ టైన్మెంట్ మాములుగా లేదు. తలా అజిత్ నటించిన లేటెస్ట్ సూపర్ హిట్ మూవీ గుడ్ బ్యాడ్ అగ్లీ ఈ వారంలోనే స్ట్రీమింగ్ కు సిద్ధమైంది.. అలాగే ప్రదీప్, దీపికా పిల్లి నటించిన అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి మూవీ కూడా ఈ వారంలోనే ఓటీటీలో అందుబాటులోకి రానుంది. నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో స్ట్రీమింగ్ అయ్యే సినిమలు చూస్తే.. ది మ్యాచ్ (సినిమా)- మే 7, లాస్ట్ బుల్లెట్ (సినిమా)- మే 7, గుడ్ బ్యాడ్ అగ్లీ (తమిళ/తెలుగు)- మే 08, ది హాంటెడ్ అపార్ట్‌మెంట్ 'మిస్సిక్' (సినిమా)- మే8, బ్యాడ్ ఇన్‌ఫ్లూయెన్స్ (సినిమా) మే 8, ది డిప్లొమ్యాట్ (సినిమా)- మే 9, ది రాయల్స్ (వెబ్‌సిరీస్)- మే 9 స్ట్రీమింగ్ కానుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో లో చూస్తే.. గ్రామ్ చికిత్సాలయమ్ (హిందీ) - మే 09 నుండి స్ట్రీమ్ కానుండగా, ఈటీవీ విన్ లో అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి (తెలుగు)- మే 08 నుండి స్ట్రీమ్ కానుంది. జియో హాట్‌స్టార్ లో చూస్తే.. స్టార్ వార్స్ (యానిమేషన్)- మే 04 నుండి స్ట్రీమ్ కానుంది. యువ క్రైమ్ ఫైల్స్ (మూవీ)- మే 5 నుండి, పోకర్ ఫేస్ (వెబ్‌సిరీస్)- మే 9 నుండి స్ట్రీమ్ కానుంది.

# జాతీయ అవార్డ్

## దక్కించుకున్న దర్శకుడు తేజ..



దర్శకుడు తేజ ఒకప్పుడు తెలుగులో వైవిధ్యమైన సినిమాలు చేసి ప్రేక్షకులని ఎంతగా అలరించారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ప్రత్యేకించి 'చిత్రం, నువ్వు నేను, జయం' చిత్రాలు తనను స్టార్ డైరెక్టర్‌ను చేశాయి. ఆ తర్వాత అదే మూసలో చిత్రాలు తీసి ఫ్లాపులు మూటగట్టుకున్నారు. చాలా ఏళ్ల తర్వాత రానా హీరోగా తెరకెక్కిన 'నేనే రాజు నేనే మంత్రి' మూవీతో హిట్ కొట్టిన తేజ ఆ తర్వాత రానా తమ్ముడు అభిరామ్‌ను హీరోగా పరిచయం చేస్తూ 'అహింస' చిత్రాన్ని రూపొందించాడు. ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర నిరాశపరిచింది. అయితే తేజ ఇప్పుడు హైదరాబాదుకు చెందిన ఏఐ స్టార్టప్ న్యూరానిక్స్‌తో కలిసి, ఇండియాలో మీడియా ఎంటర్‌టైన్ మెంట్ రంగాన్ని రక్షించే పరిష్కారాలను అభివృద్ధి చేసి జాతీయ యాంటీ-పైరసీ చాలెంజ్ అవార్డును గెలుచుకున్నారు. అమీర్ ఖాన్ చేతుల మీదుగా తేజ ఈ అవార్డ్ అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పైరసీ అనేది పెన సవాల్ కాగా, ఆన్‌లైన్‌లో కంటెంట్ వచ్చాక టేక్ డౌన్ చేయడం సరైనది కాదు. తొలి రోజు నుండే కంటెంట్ రక్షించుకోవాలి. అందుకోసమే మేము న్యూరానిక్స్ తో భాగస్వాములుగా మారాము అని తేజ తెలిపారు. వేవ్స్ 2025 ప్రదర్శనని నరేంద్ర మోదీ సందర్శించి మేడ్ ఇన్ ఇండియా ఫర్ ది వరల్డ్ విజన్‌లో భాగంగా మీడియో, కల్చర్ రంగాల్లో ఇంటెలిజెంట్ పరిష్కారాల అవసరాన్ని హైలైట్ చేసినట్టు తెలిపారు. పైరసీకి వ్యతిరేకంగా మోదీ గారి గట్టి ఆలోచనలు మనకు ఎంతో ప్రేరణను ఇస్తున్నాయి. ప్రభుత్వ మద్దతుతో ఇండస్ట్రీకి నిజమైన రక్షణ సాధ్యమవుతుంది అని తేజ స్పష్టం చేశారు. ఇటీవలి కాలంలో వినోద రంగంతో పాటు మీడియా ప్రతి సంవత్సరం కూడా పైరసీ వలన సుమారు %వి%1.2 బిలియన్ డాలర్ల నష్టం చవిచూ స్తోంది. దీనికి సమర్థవంతమైన, ఏఐ ఆధారిత రక్షణ వ్యవస్థలు అత్యవసరం. న్యూరానిక్స్‌తో పాటు తేజ తేజ రాక్ట్ కంపెనీ ఈ రంగంలో భారతదేశం సత్తాను చాటేం దుకు కృషి చేస్తున్నాయి. అయితే దర్శకుడిగా సత్తా చాటి గత రెండు దశాబ్దాలలో వెయ్యికి పైగా నటులని పరిచయం చేసిన తేజ పైరసీకి వ్యతిరేకంగా సాంకేతిక పరిష్కారాలను అందించి మరోసారి తన కృషిని చాటుకున్నారు. తేజ చేస్తున్న ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరు అభినందిస్తున్నారు.

# శ్రీతేజ్‌ని పరామర్శించిన

## అల్లు అరవింద్, బన్నీ వాసు..




పుష్ప 2 ప్రీమియర్ సమయంలో హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ మృతి చెందగా, ఆమె కుమారుడు శ్రీ తేజ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. కొద్ది రోజులుగా సికింద్రాబాద్ కిమ్స్‌లో అతనికి చికిత్స అందిస్తున్నారు. శ్రీతేజ్ గత మూడు నెలలుగా ఆసుపత్రిలోనే ఉన్నాడు. ఇప్పుడు ఆయన ఆరోగ్యం కాస్త కుదుటపడడంతో ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేశారు.

వెంటనే అక్కడి నుండి ఏషియన్ ట్రాన్స్‌కేర్ రీహాబిలిటేషన్ సెంటర్ కి తరలించగా, అక్కడ చికిత్స పొందుతున్నాడు. శీతేజ్‌ని మాములు మనిషిగా మార్చేందుకు వైద్యులు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే శ్రీతేజ్ తమను ఇంకా గుర్తు పట్టడం లేదని శ్రీతేజ్ తండ్రి తెలిపారు. తాజాగా.. శ్రీతేజ్‌ను అల్లు అరవింద్, బన్నీ వాస్ పరామర్శించారు.. అతని ఆరోగ్యం కుదుటపడి మామూలుగా మారే వరకూ అండగా ఉంటామని.. భవిష్యత్తులోనూ శ్రీతేజ్‌కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అతని కుటుంబానికి అండగా నిలుస్తామంటూ వారు భరోసా ఇచ్చారు. శ్రీతేజ్ త్వరగా కోలుకొని అందరి పిల్లల మాదిరిగా స్కూల్‌కి వెళ్లాలని ఆకాంక్షించారు అల్లు అరవింద్. కాగా, శ్రీతేజ్ ఆసుపత్రిలో చేరినప్పటి నుండి అతని ఆసుపత్రి ఖర్చులు, కుటుంబ అవసరాలు అన్నింటిని భరిస్తున్నారు బన్నీ. దర్శకుడు సుకుమార్, నిర్మాతలు కూడా వారికి ఆర్థికంగా సాయం చేశారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స మొదలు, ప్రస్తుతం రిహాబిలిటేషన్ సెంటర్‌లో ట్రీట్‌మెంట్ వరకు ఎప్పటికప్పుడు అల్లు అరవింద్, బన్నీ వాసులను పంపించి, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిని అల్లు అర్జున్ తెలుసుకుంటూనే ఉన్నారు. గతేడాది డిసెంబర్ 4న పుష్ప- 2 చిత్రం ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద ఈ ఘటన జరిగింది.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్‌లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.





తొవ్వ

epaper.thovvanews.in
web:thovvanews.in

మంగళవారం

06-05-2025


# సోమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు...

తొవ్వ ,పాలకుర్తి ,మే 05:



పాలకుర్తి సోమేశ్వర స్వామి వారిని దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు పాలకుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ముందు ఆలయ దర్శనం చేసుకున్నారు . పాలకుర్తి నియోజకవర్గంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొని న సందర్భంగా పలువురు కాంగ్రెస్ ప్రముఖ నేతలు ప్రాచీన శైవక్షేత్రమైన పాలకుర్తి సోమేశ్వర స్వామి దేవస్థానంను సోమవారం ఉదయం దర్శించుకున్నారు..ఈ సందర్భంగా పాలకుర్తి శాసనసభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి . జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి , మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ భరత్ చందర్ రెడ్డి , జనగామ జిల్లా అబ్జర్వర్లు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, బైకినీ లింగం యాదవ్ , మహబూబాబాద్ జిల్లా అబ్జర్వర్ శ్రీమతి కే. రవళి రెడ్డి స్వామివారిని ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుని ప్రత్యేక అభిషేక, ఆరాధనలు నిర్వహించారు..ఈ సందర్భంగా ఆలయ పూజారులు వారికి తీర్థప్రసాదాలను అందజేసి, ఆశీర్వచనాలు పలికారు. నేతలు స్వామివారిని నమస్కరిస్తూ, "రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ ప్రజలకు మంచి జరగాలని ప్రార్థించాం" అని పేర్కొన్నారు..ఈ ఆలయ సందర్శన తర్వాత నేతలు బ్రందావనం గార్డెన్‌లో జరుగుతున్న విస్తృత స్థాయి సమావేశానికి బయలుదేరారు.

# స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ విజయం ఢంకా మోగించాలి

## పాలకుర్తిలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై నేతల సమీక్ష పార్టీ బలోపేతానికి కార్యాచరణ..

స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ దే విజయ ఢంకా మోగించాలి
పాలకుర్తి లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై నేతల సమీక్ష
పార్టీ బలోపేతానికి కార్యాచరణ..

తొవ్వ ,ప్రతినిధి ,మే 09:



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దే విజయం కావాలని దాని కోసం ప్రతి కార్యకర్త అసెంబ్లీ ఎన్నికలో కష్టపడ్డ విధంగా కష్టపడాలని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు నాయకులూ కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. సోమవారం నియోజకవర్గ కేంద్రంలో బృందావనం గార్డెన్‌లో సంస్థాగత నిర్మాణ సన్నాహక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి



పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిధులుగా వరంగల్ ఎంపీ కడియం కావ్య , ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి. వరంగల్, జనగాం, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎర్రబెల్లి స్వర్ణ, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, భరత్ చందర్ రెడ్డి, జిల్లాల అబ్జర్వర్లు: : అమర్ అలీ ఖాన్, మేడి రవిచంద్ర,బైకినీ లింగం యాదవ్, మహబూబాబాద్ జిల్లాపొట్ల నాగేశ్వరరావు, . రవళి రెడ్డి..హాజరై మాట్లాడుతూ పార్టీ బలపడాలంటే ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి. అర్హులైన నాయకులకు ఖచ్చితంగా పదవులు వస్తాయని . నాయకత్వం అందరికీ అవకాశం ఇస్తుందన్నారు . క్షేత్ర స్థాయిలో పనిచేసి కాంగ్రెస్ పార్టీకి మద్దతును పెంచాలి. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించేందుకు మీరందరు కలిసికట్టుగా పని చేయాలి అని ఆకాంక్షించారు..ఝాన్సీ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ, పార్టీ పునర్ నిర్మాణం అంటే కేవలం పదవుల పంచకట్టే కాదు, ప్రతి గ్రామంలో నిఖార్సైన కార్యకర్తలు తయారవ్వాలి. నేడు సమయానికి తగ్గట్టు యువతను, మహిళలను ముందుకు తేవడమే ప్రధాన లక్ష్యం అని తెలిపారు..

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, పీసీసీ, డీసీసీ బేరర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మహిళా విభాగం నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ. కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు





## పొనుగోటి హాస్పిటల్ ను తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారి ..

తొవ్వ ,మహబూబాబాద్ ,మే 06:



జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ ,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సారంగం ఆధ్వర్యంలో సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని పొనుగోటి హాస్పిటల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భం గా డాక్టర్ రవి రాథోడ్ మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు అంధించు సేవలకు సంబంధిచిన రుసుముల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీకి సంబంధిచిన పరికరాలను అమర్చుకోవాలని, బయో మెడికల్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ వారు ఇచ్చే సర్టిఫికేట్ లను విధిగా తీసుకోవాలని పేరుకొన్నారు, స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు అనుమతి పొందిన రేడియాలజిస్టులు లేదా గైనకాలజిస్ట్ లు మాత్రమే గర్భవతులకు స్కానింగ్ చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన తర్వాత ఆడ, మగ అని తెలుపుట చట్టరీత్యా నేరమని పేర్కొంటూ , అన్ని స్కానింగ్ సెంటర్లలో స్కానింగ్ చేసే గదిలో మరియు వేచియుండు హాలులో తప్పకుండా ఇక్కడ లింగ నిర్ధారణ చెప్పబడదు అనే బోర్డు పెట్టాల్సిందిగా ఆదేశించారు, ఫామ్ -%ఫ్% ఏరోజువి ఆ రోజే ఆన్లైన్ చేయాలని, ఆన్లైన్ చేసిన అన్ని ఫారం-%ఫ్% లు అన్నీ ప్రతినెల 5వ తారీఖు లోపు జిల్లా వైద్య' ఆరోగ్య శాఖా కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.ఈ తనికీ లో ప్రోగ్రాం అధికారి డాక్టర్ సారంగం, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సి సి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను ఉపయోగించుకోవాలి

తొవ్వ,మహబూబాబాద్ ,మే 07:

నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాను సద్వినియోగపరుచుకోవాలని జిల్లా ఉపాధి శాఖ అధికారి రజిత ఒక ప్రకటన ద్వారా తెలిపారు . సోమవారం ఎం.ఆర్.ఎఫ్ హైదరాబాద్ సంస్థ నందు టైర్ తయారీ పరిశ్రమలో (National Apprenticeship Promotion Scheme)ప్రెంటీస్ గా పనిచేయుటకు అర్హత కలిగిన స్త్రీ/పురుష అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు జిల్లా ఉపాధి కార్యాలయం, ఈనెల తేది: 07.05.2025 న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు

**వివరాలు:**

1). పోస్ట్ పేరు: Apprentices (Manufacturing Operations) 2) శిక్షణా కాలం :3 సంవత్సరాలు (1ం1ం1, పనితీరు ఆధారంగా 3) విద్యార్హత: 10వ తరగతి/ఇంటర్ /ఐటీఐ (పాస్/ఫెయిల్) 4). వయస్సు: 18-25 సంవత్సరాలు 5). బరువు: కనిష్ఠం 47 కిలోలు 6) ఎత్తు:కనిష్ఠం 5.3 అడుగులు 7), షిఫ్టులు: 7AM-3PM, 3PM-11PM, 11PM-7AM8), వేతనం: రూ.17,500/- నెలకి 9). డిడక్షన్లు కాంటీన్ ఖర్చు రూ.350, వసతి కోసం రూ.1000 (ఐచ్చికం)10). ఇతర లాభాలు: సబ్సిడీ క్యాంటీన్, యూనిఫాం, సేఫ్టీ షూస్, వర్క్ ఇన్సూరెన్స్, ప్రభుత్వ ధ్రువీకరణ పత్రం అర్హత ఆసక్తి కల్గిన అభ్యర్దులు తేది: 07 .05. 2025 న సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కురవి రోడ్, మహబూబాబాద్ జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం, రూమ్ నెం. 25 , రెండవ అంతస్తు, అడ్రస్ నందు గల జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం లో జరుగు జాబ్ మేళా కు విద్యార్హత సర్టిఫికేట్లతో పాటు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఉపాధి అధికారి గారు కోరారు.మరిన్ని వివరాలకు: మొహమ్మద్ ఆమీర్ - 91-8886289267 ద్వారా సంప్రదించి వివరాలు పొందవచ్చునని తెలిపారు.

06-05-2025

మంగళవారం

జనరల్ న్యూస్

# ఘనంగా ఎన్ హెచ్ ఆర్ సి చైర్మన్ జన్మదిన వేడుకలు ...

తొవ్వ ,మునుగోడు,మే 06:



జాతీయ మానవహక్కుల సంఘం అధ్యక్షులు సంపత్ కుమార్ జన్మదిన వేడుకలుసోమవారం సంస్థాన్ నారాయణపూర్ మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎన్ హెచ్ ఆర్ సి భువనగిరిజిల్లా జనరల్ సెక్రెటరీ కోల మహేష్ పాల్గొని రాచకొండ గ్రామంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 52వ పుట్టినరోజు జరుపుకుంటున్నటువంటి డాక్టర్ సంపత్ కుమార్ సార్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అదేవిధంగా మానవహక్కుల ఉల్లంఘన పై పోరాటం చేయడానికి అయన వెంట బలంగా అడుగులు కదుపుతామన్నారు . ఈ కార్యక్రమాలో గ్రామా ప్రజలు హ్యూమన్ రైట్ మెంబెర్స్ పాల్గొన్నారు .

# పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య....

**భార్య ఇంటి నుంచి వెళ్లిపోయిందని మనస్తాపం సంగారెడ్డి జిల్లా మల్కాపూర్లో దారుణం**

తొవ్వ ,డెస్క్ .మే 06బీ



రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటచేసుకుంది. ఓ తండ్రి తన ఇద్దరు పిల్లల్నిచంపి . ఆ తర్వాత మనస్తా పంతో తాను ఆత్మహత్య చేసుకు న్నాడు. ఘటన కొండాపూర్ మండలం మల్కాపూర్లో జరిగిందీ కొండాపూర్ సి ఐ వెంకటేశ్ తెలిపిన వివరాలు ప్రకారం మల్కాపూర్లో నివాసం ఉంటున్న బాయికాడి సుభాష్ (45) ఆత్మ కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ల్యాబ్ టెక్నీషియన్గా పనిచే స్తున్నాడు. అతడికి భార్యమంజుల కొడుకు మరియన్ (13), కూతురు ఆరాధ్య (9) ఉన్నారు. అయితే కుటుంబంలో కలహాలతో తన భార్య ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపం చెందిన సుభాష్ తన ఇద్దరు పిల్లల్ని బండ రాయితో కొట్టి చంపి ఆ తర్వాత తాను ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే ఇంత దారుణానికి ఒడిగట్టాల్సిన అవసరం ఏమై ఉంటుందనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు. తండ్రి, పిల్లల మృతితో మల్కాపూర్లో విషాదఛాయలు అలుముకు న్నాయి. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# మండల బి జె పి అధ్యక్షులుగా సూరబోయిన సతీష్ ఎన్నిక

**జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గండి రమేష్ ఎన్నిక**

**మండల ప్రజలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు హర్షం వ్యక్తం**

తొవ్వ, నర్సింహులపేట, మే. 05





మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండల భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులుగా సూరబోయిన సతీష్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా గండి రమేష్ లు ఎన్నిక అయినట్లు మీడియాకు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. బిజెపి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు సోమవారం భారతీయ జనతా పార్టీ మానుకోట జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా ఈరోజు మానుకోట జిల్లాలోని మూడు మండలాలకు అధ్యక్షులను, జిల్లా కౌన్సిల్ సభ్యులను బిజెపి సంస్థ గత రాష్ట్ర ఎన్నికల అధికారి ఎండల లక్ష్మీనారాయణ , జిల్లా ఎన్నికల అధికారి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డిల ఆదేశాల మేరకు నియమించడం జరిగింది తెలిపారని అన్నారు.. నర్సింహులపేట మండల అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన సూరబోయిన సతీష్, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా కౌసల్యదేవిపల్లి గ్రామానికి చెందిన గండి రమేష్ గౌడ్ నియమించడం జరిగిందని వెల్లడించారు. సతీష్ ఎన్నిక పట్ల మండల కేంద్రంలోని ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో జవాన్ మృతి

తొవ్వ ,కొత్త గూడా , మే 5 :



రోడ్డు ప్రమాదంలో వీర జవాన్ మృతి చెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం లో చోటు చేసుకుంది.కొత్తగూడ మండలంలోని పెగడపల్లి బంధువుల విందు వేడుకల్లో పాల్గొని స్వగ్రామానికి వెళుతున్న క్రమంలో పెగడపల్లి గ్రామానికి సమీపంలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్టును ఢీ కొట్టడం తో మద్దెల ప్రకాశ్ అనే బీఎస్ఎఫ్ జవాన్ కు తీవ్ర గాయాలు కావడంతో అతడిని మెరుగైన వైద్యం కోసం పట్టణ ప్రాంతానికి తరలించగా చికిత్స పొందుతూ జవాను మృతి చెందడం జరిగింది.మృతుడు ప్రకాశ్ జమ్ము కాశ్మీర్ విధులు నిర్వహిస్తున్నాడు.గత ఐదు రోజుల క్రితం సెలవులపై ప్రకాశ్ స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం అందుగలగూడెం రావడం జరిగింది.

# రెవెన్యూ గ్రామసభల భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు...

**భూ భారతి చట్టం అమలులో దంతాలపల్లి మండలాన్ని జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక...**

**రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఉచితంగా దరఖాస్తులు సమర్పించవచ్చు..**

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.**

తొవ్వ ,ప్రతినిధి,మే 06:

భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం



రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు.సోమవారం దంతాలపల్లి మండలం పెద్ద ముప్పారం, ఆగాపేట, రాజవరం, మేఘతండా, దుబ్బతండా రెవెన్యూ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సుకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు,ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా 28 జిల్లాల్లో భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మన జిల్లా నుండి దంతాలపల్లి మండలాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన నేపథ్యంలో, భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సులో పాల్గొనాలని, దరఖాస్తులు స్వీకరించి నూతన చట్టం ప్రభుత్వ ఆదేశాల ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కాని ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వేరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉత్తర్వులు జారీ చేస్తారని తెలిపారు.మీ సేవా కేంద్రాలలో దరఖాస్తు ఫీజు ఉంటుందని,ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉదయం 9 :00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే,సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నెల రోజుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.రెవెన్యూ సదస్సులకు హాజరయ్యే ప్రజలకు సౌకర్యార్థ వేసవి నేపథ్యంలో త్రాగునీరు, కుర్చీలు తదితర తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గణేష్, దంతలపల్లి తహసీల్దార్ యు.సునీల్ రెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు

# పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే పిపిటీ లక్ష్యం

**టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సాము మల్లారెడ్డి**

తొవ్వ ,ప్రతినిధి ,మే 05:




పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించడమే పిపిటీ లక్ష్యమని టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి అన్నారు సోమవారం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పీపుల్స్ ప్రోగ్రెస్ ట్రస్ట్ ప్రవేశ పరీక్ష ప్రశ్న పత్రాలను రాష్ట్ర కార్యదర్శి సామ మల్లారెడ్డి స్థానిక బాలికోన్నత పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్, ప్రగతి నగర్ లోని ప్రగతి విద్యాలయంలో 5, 6, 7 తరగతులలో ప్రవేశం పొందుటకు ప్రవేశ పరీక్ష నిర్వహించామన్నారు. రాష్ట్రం లోని ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు జీవితంలో స్థిరపడేంతవరకు నైతిక విలువలతో కూడిన నాణ్యమైన ఉచిత విద్యానందిచడం వీరి లక్ష్యమన్నారు. ఈ పరీక్షకు జిల్లాలో 23 మంది హాజరయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ కార్యదర్శులు పి మంజుల, డి హుస్సేన్, మండలాల బాధ్యులు కె రాజశేఖర్, ఎం ప్రవీణ్ కుమార్, ఎం ఎ రహమాన్, ఎ రమ్య, కోఆర్డినేటర్ రాజేష్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎ వీరయ్య, ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులు జి జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు

**విలేకరులు కావలెను**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు | జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు | మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

మంగళవారం 6 మే 2025 పేజీలు 2

# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి


## ఉత్తర తెలంగాణలో స్వల్ప భూకంపం

### రిక్టర్ స్కేల్‌పై 3.8 తీవ్రత.. భయంతో రోడ్లపైకి వచ్చిన ప్రజలు

**కరీంనగర్, నిర్మల్, దుబ్బాక, మే 5:** ఉత్తర తెలంగాణలో సోమవారం సాయంత్రం స్వల్పంగా భూమి కంపించింది. నిర్మల్, నిజామాబాద్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి మెదక్ జిల్లాలోని పలు ప్రాంతాలపై ఈ ప్రభావం కనిపించింది. సోమవారం సాయంత్రం 6.50 గంటల సమయంలో వచ్చిన భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.8గా నమోదైంది. భూకంప కేంద్రం ఆసిఫాబాద్ వద్ద ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి జిల్లాల్లో భూకంపం వచ్చిన కాసేపటికే ఈదురు గాలులు వీయడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయమేర్పడింది. భయంతో ప్రజలు వీధుల్లోకి పరుగులు తీశారు.

# 10 గంటలకు వస్తాం....
# 4 గంటలకు వెళ్తాం

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉద్యోగుల తీరు
### - తూతూ మంత్రంగా జిల్లా అధికారి తనిఖీలు



**తోవ, నెల్లికుదురు, మే 05**
మండల కేంద్రంలో ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, ఉద్యోగులు, సమయపాలన పాటించని వైనం తేటతెల్లమవుతుంది. వివరాల్లోకి వెళితే సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 9 గంటల వరకు వైద్య సేవలు అందించడానికి వైద్యులు సిబ్బంది రాకపోవడంతో రోగులు నానా అవస్థలు పడ్డారు. 10 గంటలకు వస్తాం 4 గంటలకు వెళ్తాం అన్నట్లుగా వారి తీరు ప్రస్ఫుటమవుతుంది. మండలంలోని 36 గ్రామపంచాయతీలకు పెద్దదిక్కుగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల నిమిత్తం వచ్చే రోగులకు వైద్యులు సిబ్బంది రాకపోవడంతో నిరాశ ఎదురవుతుంది. అసలే ఎండాకాలం ఎండలు మండుతున్న సమయంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం 24 గంటలు అందుబాటులో ఉండే విధంగా “ఎపిడమిక్ టీం”ఏర్పాటు చేస్తూ. ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసిన వాటిని ఉల్లంఘిస్తూ తమదైన శైలిలోనే రావడం వెళ్లడం జరుగుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను అధికారులు పరిశీలిస్తేనే ఏ మేరకు వైద్య సేవలు అందుతున్నాయో తెలుస్తుందంటున్నారు. పలుమార్లు జిల్లా వైద్యాధికారి తనిఖీలు చేసి పలు సూచనలు సలహాలు చేసిన వారి తీరు మారకపోవడం గమనహారం. ఉన్నతాధికారులు చొరవ చూపి విధుల పట్ల అలసత్వం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు..




### ఆదివాసీ ప్రాంతాల్లో శాంతియుత వాతావరణం

# నెలకొల్పాలి

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



**ధర్మారం, మే 5:** విప్లవోద్యమంతో తనకు బంధాలు తెగిపోయినా, అదివాసీయుల పేగు బంధం తెగిపోలేదని, ఆదివాసీ ప్రాంతాల్లో స్వేచ్ఛ, శాంతియుత వాతవరణం నెలకొల్పాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. సోమవారం ధర్మారం మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీ బిడ్డలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చట్టాన్ని ఎవరూ చేతిలోకి తీసుకోకుండా ఆదివాసి ప్రాంతాల్లో స్వేచ్ఛ, శాంతి వాతావరణం నెలకొల్పడం ఈ రాష్ట్రంతో పాటు దేశానికి అవసరమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి సంక్షేమం – అభివృద్ధి రెండు కళ్ల లాంటివని, సంక్షేమాన్ని మరువకుండా అభివృద్ధిని విస్మరించకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని నడిపిస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ ఆలోచన విధానంతోనే దేశంలో కులగణన చేపట్టారని, అందుకు తెలంగాణ రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయడం సంతోషదాయకమని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణతో పాటు పేదలకు లబ్ధి జరిగే సంక్షేమ పథకాలను సీఎం రేవంత్‌రెడ్డి చేపడుతున్నారన్నారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నిరుద్యోగులను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చి నిరుద్యోగులను ఆదుకుందన్నారు.ధర్మారం తెనుగువాడ నుంచి ఎండపల్లి ఎక్స్ రోడ్డు వరకు సీఆర్ఆర్ గ్రాంటు నుండి 3 కోట్ల 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణానికి, ఖిలావనపర్తిలోని పోచమ్మ ఒర్రె వద్ద సీఆర్ఆర్ గ్రాంటు నుంచి కోటి 25 లక్షల వ్యయంతో పనులకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి శంకుస్థాపస చేశారు. ప్రభుత్వానికి ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికి ఉచిత విద్యుత్, సన్నబియ్యం, ఉచిత బస్సు వంటి పథకాలు పేద ప్రజల కోసం చేపడుతున్నామన్నారు.

# సంక్షేమం , అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన

**రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దాసరి అనసూయ (సీతక్క)**

**తెనుగువాడ నుంచి ఎండపల్లి క్రాస్ రోడ్డు వరకు 3 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క**



పెద్దపల్లి ప్రతినిధి,
, మే–05:
సంక్షేమం , అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం మంత్రి సీతక్క ధర్మారం మండలం తెనుగువాడ ధర్మారం నుంచి ఎండపల్లి క్రాస్ రోడ్డు వరకు 3 కోట్ల 20 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు ధర్మారం రావడం సంతోషంగా ఉందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లు లాగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలన కొనసాగిస్తున్నామని అన్నారు.ప్రజల సంక్షేమం మరవడం లేదని, అదే సమయంలో అభివృద్ధి విస్మరించడం లేదని, ఇదే పంథా కొనసాగిస్తూ పాలన జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలకు అత్యధికంగా నిధులు ఇవ్వాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్ , మహిళా సంక్షేమ శాఖ నుంచి నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు. దేశవ్యాప్తంగా కులగన చేపట్టాలని రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను మొట్టమొదటిసారి అమలు చేసింది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. మన రాష్ట్రంలో చేసిన కులగలను ఆదర్శంగా తీసుకుని కేంద్రం కుల గణన ప్రకటించడం సంతోషకరమని అన్నారు. 30 సంవత్సరాలు పెండింగ్లో ఉన్న వర్గీకరణ సమస్యను కూడా పరిష్కరించామని అన్నారు. పేదలకు లబ్ది చేకూర్చే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మార్కెట్లో సన్న బియ్యం కిలో 50 నుంచి 60 రూపాయలు ఉందని, ప్రజా ప్రభుత్వం పేదలకు ఉన్నత వర్గాలు తినే సన్నబియ్యాన్ని పూర్తి ఉచితంగా రేషన్ ద్వారా మనిషికి 6 కిలోలు పంపిణీ చేస్తుందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతులకు సన్న వడ్లకు బోనస్,20 వేల కోట్ల రుణ మాఫీ, వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన నిరుద్యోగ యువత ను గత పాలకులు విస్మరిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే 60 వేలకు పైగా నియామక పత్రాలు పంపిణీ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ. పి. ఆర్.చక్రవర్తి పి.ఆర్.ఈ.ఈ.గిరీష్ బాబు , తహసిల్దార్ వకీల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏఈ పి.ఆర్.రాజశేఖర్, అనుదీప్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నీరందించిన ఘనత కేసీఆర్

**మల్కపేట రిజర్వాయర్ కేసీఆర్ హయంలోనే పూర్తి**

**మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్య**

**మల్కపేట రిజర్వాయర్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**



కోనరావుపేట:మే 5 రాజన్నసిరిసిల్ల జిల్లాలో రైతులకు సాగునీరందించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌దేనని మాజీ ఎంపీపీ ఎదురుగట్ల చంద్రయ్యగౌడ్ అన్నారు. స్థానిక రైతులతో పాటు బీఆర్ఎస్ నాయకులతో కలిసి మల్కపేట రిజర్వాయర్ కుడికాలువ వద్ద పారుతున్న సాగునీటిలో తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేయడంతో పాటు జలాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మల్కపేట రిజర్వాయర్ ప్యాకేజ్–9 పూర్తయిందన్నారు. గత ప్రభుత్వంలోనే రిజర్వాయర్లోకి రెండు మోటార్ల ద్వారా ట్రయల్ రన్ పూర్తి చేసి 1 టీఎంసీకి పైగా నీటినింపామని గుర్తు చేశారు. అప్పటికే కుడి కాలువ పనులు పూర్తి కావడంతో పాటు కాలువలో కొద్దిమేర పనులు నిలిచాయన్నారు. కాలువలో ఉన్న చెత్తను తొలగించి కాంగ్రెస్ ప్రభుత్వమే పనులు చేసిందని చెప్పుకోవడం విడ్డూరమన్నారు. రైతులకు సాగునీందరందించడమే లక్ష్యంగా కేసీఆర్ కృషి చేశారన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు రిజర్వాయర్ను మేమే నిర్మించామని గొప్పలు చెప్పడం సరికాదన్నారు. ప్రభుత్వాలు వస్తుంటాయ్ పోతుంటాయ్ కానీ మంచి చేసిన పనులను గుర్తించే సామర్థ్యం ఉండాలన్నారు. ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అన్ని మా హయంలోనే చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. కాలువలో పోతున్న మల్కపేట రైతులకు కనీసం నష్టపరిహారం అందించకుండా, వారితో చర్చలు జరుపకుండా పోలీసు బలగాలను మోహరించి వారిని అడ్డుకోవడం సరికాదన్నారు. ఇప్పటికైన రైతులకు తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మల్కపేట రిజర్వాయర్ కుడికాలువలో పారుకున్న నీటిని చూసి రైతులు కేసీఆర్ను గుర్తు చేసుకుంటున్నారని, ప్రజల మనుస్సులో నుండి ఎవరు తొలగించరని పేర్కొన్నారు. ఇక్కడ సింగిల్ విండో డైరెక్టర్ పొట్లపెల్లి సత్యనారాయణ రావు,గ్రామశాఖ అధ్యక్షుడు ఉత్తమ్ శ్రీనివాస్,నాయకులు సిద్దంశెట్టి శ్రీనివాస్,గుప్తా మహేందర్,శంకర్,రైతులు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# దేశభక్తి పెంపొందించే కార్యక్రమాలు నిర్వహించాలి

**జిల్లా కార్యవాహ కొండేటి బాలరాజు**

చొప్పదండి, మే 5 :
చొప్పదండిలోని సిద్దార్థ హై స్కూల్ ప్రాంగణంలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ రామడుగు, కొత్తపల్లి ఖండల ప్రారంభిక్ శిక్షా వర్గ విజయవంతంగా ముగిసింది. ఈ వర్గలో స్వయంసేవకులకు దేశభక్తి, క్రమశిక్షణ, బౌద్ధిక్ శారీరక్ అంశాలపై శిక్షణనిచ్చారు.వర్గ ముగింపు సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ కొండేటి బాలరాజు పట్టణ ప్రముఖులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ దేశభక్తి, సామాజిక సమరసత, కుటుంబ విలువలు, సాంస్కృతిక విలువలను పెంపొందించే కార్యక్రమాలు నిర్వహిం చాలని పిలుపునిచ్చారు.సంఘ్ కార్యక్రమాల ప్రాముఖ్యతను, దేశభక్తి, శీలవంతమైన వ్యక్తిత్వ నిర్మాణంలో శిక్షా వర్గ ల పాత్రను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహ కార్యవాహ గుత్తికొండ రాజశేఖర్,జిల్లా ప్రచార ప్రముఖ్ గీకురు శ్రీనివాస్, వర్గ కార్యవాహ దీకొండ అన్వేష్, రామడుగు ఖండ కార్యవాహ డబుల్కార్ ప్రవీణ్,చేపూరి సత్యనారాయణ, ఒరుగంటి విష్ణువర్ధన్,గుండేటి శివశంకర్ , జగన్నాథం, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన్ బెట్టింగ్‌కు యువకుడి బలి

రామగిరి, మే 05 :



ఆన్లైన్ బెట్టింగ్ మత్తు మరో కుటుంబాన్ని ఊహించని విషాదంలోకి నెట్టింది. పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీలో వేముల వసంత్ కుమార్ (27) అనే యువకుడు ఆదివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వసంత్ కుమార్ ఓసీపీ–2 పరిధిలోని సీ–5 కంపెనీలో వోల్వో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. కొంతకాలంగా ఆన్లైన్ బెట్టింగ్‌కు బానిసయ్యాడు. మొదట్లో కొంత లాభం వచ్చినా, ఆ తర్వాత భారీగా నష్టపోయాడు. గతేడాది డిసెంబరులో ఈ విషయం తండ్రి రవిశంకర్‌కు తెలిసి, వసంత్‌ను మరెప్పుడూ ఇలాంటి బెట్టింగులు చేయొద్దని మందలించి రూ.4 లక్షల అప్పు తీర్చాడు. అయితే వసంత్ మళ్లీ బెట్టింగ్‌కు అలవాటు పడి తాజాగా మరోసారి నష్టపోయాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేకుల పైపు సాయంతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులు బంధువులను ఇంటికి వెళ్లి వచ్చేసరికి ఈ దృశ్యం చూసి షాక్‌కి గురయ్యారు. వెంటనే వసంత్‌ను సమీప డిస్పెన్సరీకి తీసుకెళ్లినా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెద్దపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్టు ఎస్ఐ చంద్రకుమార్ తెలిపారు.

# తహశీల్దార్ కు వినతిపత్రం అందించిన క్రిస్టియన్ అసోసియేషన్

కొడిమ్యాల,మే 05 :



మండల కేంద్రంలోని క్రిస్టియన్ అసోసియేషన్ సభ్యులు కమ్యూనిటీ హాల్,సమాధుల స్థలం కొరకు భూమిని కేటాయించాలని కోరుతూ సోమవారం ఎమ్మార్వో రమేష్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా క్రిస్టియన్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు జీవన్ కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో దాదాపుగా 100 సంవత్సరాల పైగా క్రైస్తవ్యం కొనసాగుతుందని అట్టడుగు వర్గాల ప్రజలు మిషన్ బడులకు వెళ్లి విద్య నేర్చుకొని ప్రయోజకులయ్యారని ఇప్పటికి మండలంలోని అన్ని గ్రామాల నుండి మూడు వేల మందికి పైగా క్రైస్తవ్యంలో కొనసాగుతున్నారని తెలిపారు.కమ్యూనిటీ హాల్,సమాధి స్థలాల కొరకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి కూడా తీసుకెళ్తామని పేర్కొన్నారు. క్రిస్టియన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బల్ల అబ్రహం,కోశాధికారి బొడ్డెల్లి స్టీఫెన్,గౌరవ సలహాదారులు పర్లపెల్లి ఏలియా,మేరుగు శ్యాంపాల్,రత్నం, ఎలీషా,అహరోను,జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.